# కోపము నుండి ప్రేమలోనికి అభివృద్ధి చెందుట

## Growing from Anger to Love




పైన చెప్పబడినవన్నియు దేవుడిచ్చిన స్వాభావిక అవసరతలు లేక అక్కరలై యున్నాయి. అవి ప్రజల్ని వాస్తవికతలోనికి త్రోసే శక్తులైయున్నాయి. సంతృప్తి కొరకైన దురాశలేని ప్రణాళికను యేసు తెలియజేసాడు.

**పాఠం కొరకు లేఖన భాగం:** మత్తయి 5:38-48.

## ఉపోద్ఘాతం

మత్తయి సువార్త ఆరవ అధ్యాయంలో ఒక క్రైస్తవుని జీవితం యొక్క మరొక కోణాన్ని యేసు తెలియజేస్తాడు; కాబట్టి ముందు చూపబడిన పటం మూడో భాగంలో ఈ చివరి పాఠంలోనికి మనం వెళ్ళక మునుపు ఐదో అధ్యాయం యొక్క సంక్షిప్తవర్ణనయై యున్నది. క్రైస్తవులమైన మనం మన శత్రువులను ప్రేమించమని గట్టిగా కోరే దేవుని కుమారుని లక్షణాలను అభివృద్ధి చేసే బలములను (dynamics) అర్థం చేసుకోవడమే ఈ పాఠం యొక్క ఉద్దేశమై వుంది.

బాప్తిస్మమిచ్చు యోహాను, దేవుని కుమారుడైన యేసుక్రీస్తును గూర్చి ముందుగా ప్రకటించటానికి వచ్చాడు. ఇశ్రాయేలీయుల పట్ల అతడు కలిగియున్న పరిచర్య ఏమిటంటే, “తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై... ఆయనకు ముందుగా వెళ్లును...” లూకా 1:17. అన్య సంతానాన్ని, అబ్రాహాము సంతానాన్ని దేవుడు వేరుపరచినప్పుడు దేవుడు తన మనస్సులో కలిగియున్న “ఫలవర్ధకమైన” ప్రజలుగా ఇశ్రాయేలీయులు ఉండి యుండలేదు (ఆది. 12:1-3; యెషయా 5:1-7). యూదుడు మరియు అన్యుడు మధ్య ఉన్న వేరుచేయబడిన స్థితిని తొలగించటమే ఈ లోకంలోనికి క్రీస్తు రావడానికి గల కారణమైయుంది (ఎఫెసీ. 2:11-22). లోకంలో ప్రజలందరూ జన్మించడానికి ముందుగా దేవుడు ఉద్దేశించిన ఫలాన్ని వారందరి నుండి ఆయన కోరుతున్నాడు (రోమా 8:28-30; ఎఫెసీ. 1:3-14; హెబ్రీ. 2:10-12). దేవుడు మానవుల నుండి ఎల్లప్పుడూ కోరుకునేది ఫలమే. దేవుని కోసం ఫలం ఫలించునట్లుగా పొలాన్ని సిద్ధపరచటానికి యేసు వచ్చాడు (1 కొరింథీ. 3:5-11). ఆయన నిత్య రాజ్యంలో బిడ్డలుగా ఉండటమే ఆ ఫలం (ప్రకటన 3:21, 22; 21:7).

దేవుని యొద్దకు బిడ్డలను తీసుకురావడమే యేసు పరిచర్యయై వుంది. ప్రజలు పశ్చాత్తాపమునొంది మారుమనస్సు పొందునట్లు ఆయన రాజ్యాన్ని ప్రకటించాడు. బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పాడు, “మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి,” లూకా 3:8. జీవితంలో రెండవ ప్రారంభం కొరకు మానవాళికి అవకాశం ఇచ్చే నిమిత్తం సిలువపై యేసు తన శరీరాన్ని అర్పించుకున్నాడు. ఒక వృద్ధుడు సహితం తిరిగి జన్మించగలడు (యోహాను 3:3-6). దేవుడు తన రాజ్యాన్ని వారి నుండి తీసివేసి ఫలం ఫలించే ప్రజలకు ఇస్తాడని యేసు యూదా నాయకులకు చెప్పాడు. (మత్తయి 21:43). ఆయన ఈ ఆజ్ఞను క్రీస్తు సంఘాలకు ఇచ్చాడు (మత్తయి 28:18-20; రోమా 16:16).

దేవుడు ప్రజల్ని సాతాను రాజ్యంలోనుండి తన రాజ్యంలోనికి పిలిచాడు (అపో. కార్య. 26:18). ఈ రీతిగా సంఘం అనే పదాన్ని మనం అర్థం చేసుకోవాలి. దేవుని కొరకు ఫలించేలా

ఒక అవకాశం ఇవ్వబడిన ప్రజలే సంఘం (మత్తయి 28:18-20). సంఘ సభ్యులు మరియు చిన్న పిల్లలు దేవుని రాజ్య పౌరులై యున్నారు. దేవుని రాజ్యంపై గల అధికారం యేసుకు ఇవ్వబడింది. సభ్యులమైన మనం - వెదకిరక్షించుట అనే యేసు పరిచర్యలో చేరే బాధ్యతను కలిగియున్నాం (లూకా 19:10). క్రైస్తవులమైన మనం భూమి మీద జీవిస్తుండగానే ఫలం ఫలించే మనలను దేవుని యొద్దకు యేసు తీసుకు వచ్చే ఫలమైయున్నాం (మత్తయి 7:21-23).

యూదుల కోసం యెరూషలేములో దేవుడు ఏర్పాటు చేసిన దానికంటే మరింత శ్రేష్టమైన ఆరాధనను స్థాపించడానికి యేసు ఈ లోకానికి రాలేదు. క్రొత్త నిబంధనలో ఆరాధనను గూర్చి బహు కొద్దిగా చెప్పబడింది. మత్తయి సువార్త ఆరవ అధ్యాయంలో దేవునికి మనం చేసే ఆరాధనలో ఉండాల్సిన సరియైన వైఖరిని గూర్చి యేసు సూచనలిస్తాడు. ఆరాధన అనేది సంఘం కోసం యేసు నియమించిన పరిచర్య కాదు. మన భౌతిక అవసరతల సంతృప్తి కొరకు భూమిని మరియు ఇతర ప్రజలను దేవుడు సిద్ధపరచిన తీరును బట్టి ఆయన పట్ల మనం చూపించే ప్రతిస్పందనయే ఆరాధన. మన ఉన్నతమైన అవసరతల సంతృప్తి యొక్క నిరీక్షణను ఆయన మనకిచ్చియున్నాడు గనుక మనం ఆయనను ఆరాధిస్తాము.

ఆరాధనా కార్యములు సంఘానికివ్వబడిన పరిచర్య అని చెప్పేవారు అబద్ధ ప్రవక్తలైయున్నారు. ఆరాధనను యేసుక్రీస్తు యొక్క పరిచర్యగా అంగీకించేవారు తీర్పు దినమున తీవ్రమైన సమస్యలో ఉంటారు. ఆదివారం ఉదయకాల ఆరాధనను సంఘ పరిచర్యగా చెప్పే ఈ బోధకులే -క్రైస్తవుడిగా మారి పాపాల్ని క్షమించమని దేవుడ్ని ఎల్లప్పుడూ అడగటం అనేది పరలోకంలో మనకొక యింటిని ఇస్తుందని కూడా చెప్తారు. ఇదొక అబద్ధం. మన తీర్పు అనేది మనం ఫలించటాన్ని బట్టి ఉంటుందే కాని కృపను గూర్చి కాదని ప్రతి నిజ క్రైస్తవుడు తప్పక అర్థం చేసుకోవాలి (యోహాను 5:28-30; రోమా 2:5,6; 2 కొరింథీ. 5:10; మత్తయి 25:31-46).

మన వాక్య భాగంలో యేసు ఉంచబోవు సవాలును బట్టి ఈ ఉపోద్ఘాతం ఈ రీతిగా ఇవ్వబడింది. సంఘం యొక్క కర్తవ్యం/పరిచర్య - ఆరాధన మరియు "రక్షింపబడటం" అంటే ఫలించేవారుగా ఉండకుండానే పరలోకానికి వెళ్లడం అనే వాటిని నమ్మే అవకాశం గల ప్రజలు మన వాక్య భాగంపై అంత శ్రద్ధను కనుపరచరు. వాస్తవానికి, అది సంఘం కొరకు బాగా ఆదర్శంగా ఉన్నట్లు కనబడుతుంది. ఇది ఆదర్శమే కాదు. ఇది ఉప్పు మరియు వెలుగుగా మారటంలో ఒక పెద్ద అడుగు. ఫలాన్ని ఫలించేవారందరూ ఉప్పు మరియు వెలుగుగా మారతారు. ఉప్పు మరియు వెలుగుగా మారేలా ఇతరులను ప్రేరేపించటమే వారి లక్ష్యం.

మన స్వంత వ్యక్తిగత సంతోషం కొరకు ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని ఎలా వృద్ధి చేసుకోవాలి మరియు బలమైన గుణాన్ని ఎలా నిర్వహించుకోవాలి అనే వాటిని గూర్చి ఐదవ అధ్యాయంలో ఉన్న ముందటి పాఠాలను మనం అభ్యసించాం. మన స్వాభావిక అవసరతల కొరకైన సంతృప్తిని పొందడం ఎలాగో మనం నేర్చుకున్నాం. అలాగే ఒక కుటుంబాన్ని ఎలా నిర్వర్తించాలో మనం నేర్చుకున్నాం. దేవుని నిత్యమైన కుటుంబంలో బిడ్డల కొరకు ఉన్న మూలామే మన కుటుంబము. "సహోదరుడా" అని పిలుచే వారితో సహసాన్ని ఎలా కలిగి యుండాలో కూడా మనం నేర్చుకున్నాం. మత్తయి 5:21-26.

అయిననూ, ఈ అభ్యాసమందు మత్తయి 5:10-12లో యేసు ఎవరి గూర్చియైతే మాట్లాడుతున్నాడో ఆ ప్రజలను మనం కలుసుకోబోతున్నాం. మనం దేవుడ్ని ఆరాధించడానికి కూడుకొనియుండునట్లుగా వారు సహోదర సహోదరీలు కారు. మనం కలుసుకొనే ఈ ప్రజలు సంఘం బయట ఉండే ప్రజలైయున్నారు. 1 కొరింథీ. 14:23. సంఘం ఈ ప్రజలకే దేవుని రాజ్యాన్ని బోధించాలని యేసు ఆజ్ఞ ఇచ్చాడు. వారు లోకరాజ్యములో పరిపక్వత చెందిన ప్రజలు. వారి స్వాభావిక అవసరతల సంతృప్తిని పొందకపోయిన కారణాన్ని బట్టి కొంత మంది అల్పబుద్ధిగలవారైయున్నారు. కొరింథీ సంఘ సభ్యులు కడగబడక ముందు, పవిత్రులుగా తీర్చబడక ముందు ఎలా ఉన్నారో అలాగే వీరు కూడా వారిని పోలి ఉన్నారు (1 కొరింథీ. 6:9-11). లోకంలో ఉన్న ప్రజలకు సువార్తను ప్రకటించే నిమిత్తం మనల్ని ద్వేషించువారిని మనం ప్రేమించగలవారమైయుండాలి.

యేసు నియమావళి ప్రకారం దేవుని రాజ్యాన్ని అంగీకరించే సవాలును సంఘం అంగీకరించనట్లయితే, జన సమూహములు నరకంలోనికి వెళ్తారు. మనం ఆయన రాజ్యాన్ని అంగీకరించినప్పుడు దాని కొరకు మనం ఫలం ఫలించేవారుగా తప్పక మారాలి. చీకటిలో ఉన్న ప్రజలు దేవుడు ప్రకటించిన సమస్యలను కలిగియుంటారు. అవి వారిని పరలోకానికి బయట ఉంచుతాయి.

> *పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధికులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము.* *ప్రకటన 21:8.*

ఇదే విధమైన కొన్ని గుణలోపాలతో ఉన్న ప్రజలకు మనమెలా సహాయం చేయవచ్చో అని యేసు బోధించిన దానిని మన గత పాఠాలలో దయచేసి గమనించండి. వారికెలా సహాయం చేయవచ్చో ఇప్పుడు మనకు తెలుసు. ఇది మన కోసం చేయటానికి మరొకరిని మనం నియమించుకునే కార్యం కాదు. వ్యక్తిగతంగా, మన కోసం ఇది మూడు రకాల ఉద్దేశాన్ని కలిగియుంది. ఒక ఉద్దేశమేమిటంటే ప్రేమించటం చేత మనం ప్రేమగా మారగలము. దేవుని ప్రేమ మనలో పరిపూర్ణమైనది (1 యోహాను 4:12). మొదటిగా, దీనిని చేయకుండా ఒక క్రైస్తవుడు

ఆత్మ ఫలాన్ని అభివృద్ధి పరచుకోలేడు (గలతీ. 5:22, 23). ఉదాహరణకు, ఇతరుల పట్ల మనం కనికర క్రియలు చేయకుండా మనం కనికరం గల వారంగా ఉండలేము. మనం తిరిగి ఏమీ ఆశించకుండా ఒక వ్యక్తిపట్ల ప్రేమ లేకుండా ప్రేమ (అగాపే) లక్షణాన్ని అభివృద్ధి చేసుకోలేము. రెండవదిగా, ఒక దానిని సాధించుటకై మన స్వాభావిక వాంఛ కొరకైన సంతృప్తిని ఇది తెస్తుంది. మూడవదిగా, మనం ఫలించేవారంగా ఉండే విధానమిదే గనుక తీర్పు దినమున మనం మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. బుద్ధిహీన లక్షణాలతో ఉన్న ప్రజలు మన ప్రయత్నాలను అభినందించకపోవచ్చు మరియు అందుకే మన వాక్య భాగాన్ని మనం చదవాల్సిన అవసరత ఉంది.

ఇట్టి ప్రేమ లక్షణం కొరకైన గ్రీకు పదం "అగాపే". "అగాపే" యొక్క పూర్తి మరియు సరియైన నిర్వచనం కొరకు దయచేసి మొదటి కొరింథీ, పదమూడవ అధ్యాయాన్ని చదవండి.

## పాఠం

ప్రజలు తమ శత్రువులపై తిరిగి పగతీర్చుకునే వారిగా నేటి సినిమాలు మరియు సమాజం పనిచేస్తున్నాయి. ఇతరుల అవసరతల పట్ల త్వరగా స్పందించేవారు తరచూ "పిరికి వ్యక్తులు" గా పోల్చబడతారు "పురుషులని" ఋజువు పరచుకోవాలని కోరు కొంతమంది బాలురు అక్రమంగా తిట్టడం, త్రాగడం మరియు జీవించడం చేస్తారు. మనం గత పాఠాలలో చదివినట్లుగా, ఈ అలవాట్లు బలమైన గుణానికి వ్యతిరేకంగా పనిచేస్తాయి. ఒక వ్యక్తి బలంగా ఉండాలంటే కొంచెం చెడుగా ఉండాల్సిన అవసరం ఉందనే తలంపును "అతడు-మానవుడు" (He-man) అనే తత్వవేత్తలు తెలియజేస్తున్నారు.

బాగా మంచిగా ఉండాలనే భయాన్ని కలుగజేసే ప్రేరేపణయే బలంగా ఉండటానికి ఒక వాంఛ. ప్రజలు బలహీనంగా ఉండటానికి భయాన్ని కలిగియున్నారు. బలమైన గుణం అనేది పైకి కనిపించే ప్రవర్తన, మంచి లేక చెడు అనే వాటి యొక్క పనిచేసే తీరు కాదు. ఇది ఒక వ్యక్తి ప్రవర్తించే శక్తిని కలిగియుంటుంది. ఒకని ప్రవర్తన బలం అనేది అతని లేక ఆమె గుణబలాన్ని కొలిచేదై వుంది. ఇతర ప్రజలలోను మరియు తమలోను ఉండే బలమైన గుణాన్ని ప్రజలు మెచ్చుకుంటారు.

స్వార్థపూరిత ప్రజలను ఎవ్వరూ మెచ్చుకోరు. వారు బలమైన గుణాన్ని కలిగి యుండాలని తలంచనే తలంచరు. తన స్నేహితుల కోసం అతని లేక ఆమె స్వంత ఇష్టాలను త్యాగం చేసే వ్యక్తి అందరి చేత మెప్పుపొందుతాడు; అంటే వారు చూపించేది లేదా ఇచ్చేది మరలా తిరిగి పొందాలని ఇష్టపడరు. మన వాక్య భాగంలో యేసు మాట్లాడిన ప్రేమ ఇలాంటిదే. ప్రేమ లేకుండా బలమైన గుణాన్ని గూర్చి మనం మాట్లాడలేము. నీతిప్రవర్తనను అనుగ్రహించే బలమైన గుణం చేత ప్రేరేపించబడు మంచి ప్రవర్తన ప్రేమను కలిగియుంటుంది. కాని భయం చేత ప్రేరేపించబడు మంచి ప్రవర్తనలో ప్రేమ ఉండదు. ఈ రెండింటికి ఇదే వ్యత్యాసం. బలమైన గుణం కలిగియుంటే స్నేహితుల పట్ల మరియు శత్రువుల పట్ల స్వార్థం లేకుండా ఉండగలుగుటకు బలముంటుంది (రోమా 5:6-8).

దేవుని కుమారుని వలె ఉన్న గుణాన్ని మరియు వ్యక్తిత్వాన్ని నిజంగా అభివృద్ధి పరచుకోవడానికి మనం నిర్ణయించుకునే వరకు, మత్తయి 5:38-42 లో ఉన్న దుష్ట వ్యక్తితో వ్యవహరించే సరైన విధానాన్ని చర్చించటానికి క్రైస్తవులు సిద్ధపడకపోవచ్చు. "నీ సహోదరుడ్ని ప్రేమించు మరియు నీ శత్రువును ద్వేషించు" అనే స్థితి నొద్ద యేసు యొక్క అసలైన శ్రోతలైన యూదుల కొరకు దేవుడు ఒక ప్రామాణికమును గూర్చి చెప్పాడు. ఎందుకు? దీనికి జవాబు మనల్ని గుణంలోని చర్చకు తీసుకు వెళ్తుంది.

గుణమనేది మన వ్యక్తిత్వం యొక్క పరీక్ష. వ్యక్తిత్వమనేది మన సంతోషం యొక్క పరీక్ష అందుకే దేవుని కుమారునిగా ప్రవర్తింపచేయు ఎనిమిది ఆరోగ్యకరమైన ఉద్రేకాలను బోధించటంచేత యేసు తన ప్రసంగమును ప్రారంభించాడు.ఈ ఉద్రేకాలను మనం అభివృద్ధి పరచుకుంటున్నామని క్రైస్తవులు తెలుసుకునే విధానం మన గుణం యొక్క బలముపై ఆధారపడి ఉంటుంది. ఆత్మీయ ఎదుగుదల మహిమ నుండి మహిమకు వెళుతూఉంది (2 కొరింథీ. 3:12-18). ఈ లేఖన భాగంలో పాత నిబంధన యొక్క ముసుగు తొలగింపబడింది కనుక యేసుక్రీస్తు సారూప్యము లోనికి వెళ్లే ఆత్మీయ ఎదుగుదల ప్రారంభం కాగలదని పౌలు కొరింథీ క్రైస్తవులకు చెప్పాడు. మన వాక్య భాగంపై పౌలు వాఖ్యానించగలిగాడు.

పరలోకపు తండ్రి పరిపూర్ణుడైయున్న ప్రకారం క్రైస్తవులు పరిపూర్ణులై యుండటానికి ప్రామాణికమును బోధించటం బాగా అవసరమని యేసు తలంచాడు. మత్తయి 5:48. అపొస్తలుడైన పౌలు దీనిని క్రొత్తనిబంధనకు పోల్చి చూపించాడు (2 కొరింథీ. 3:4-6). యేసుక్రీస్తు యాజకత్వం ద్వారా క్రొత్త నిబంధన అనుగ్రహించబడింది. (1 తిమోతి 2:5, 6; హెబ్రీ. 8:6). పాపం కొరకైన ప్రాయశ్చిత్తము వలె, యేసురక్తాన్ని యేసుక్రీస్తు యాజకత్వాన్ని అనుగ్రహించాడు. ఇది పాపాన్ని తొలగించడానికి కేవలం త్యాగ గుణాన్ని మాత్రమే కలిగియుండలేదు, ఇది క్రొత్త నిబంధనను అంగీకరించేవారి మనస్సాక్షి నుండి పాపము యొక్క అవమానమును కూడా తొలగిస్తుంది (హెబ్రీ. 9:11-15; 10:1-4). ప్రతిఫలంగా, యేసుక్రీస్తు యాజకత్వం ఏర్పాట్లు చేసింది గనుక దేవుడు తనకు తానే పరిశుద్ధాత్మ వ్యక్తిత్వం చేత క్రైస్తవులతో సహవాసం చేయగలడు (గలతీ. 4:4-7; 1 కొరింథీ. 3:16; 2 కొరింథీ. 13:14).

ప్రజలందరి ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చియుండగా మరియు మన ఆత్మలు దేవుని పోలికెలో రూపొందింపబడియుండగా, క్రైస్తవులు మన ఆత్మల ఎదుగుదల కొరకైన లక్ష్యము వలె దేవుని వ్యక్తిత్వాన్ని దత్తత తీసుకుంటారు (హెబ్రీ. 12:9; యాకోబు 3:9). యేసు దేవుని వ్యక్తిత్వాన్ని మనకు చూపించాడు మరియు అదే సమయంలో జీవ నియమమును కూడా బయలుపరిచాడు (యోహాను 1:3; 14:9). క్రైస్తవులలో ఈ అభివృద్ధి జరగటం ప్రారంభించుచుండగా మనం "ఉప్పు మరియు వెలుగు"గా మారుచున్నాం. ఈ రకంగా మనం దేవునికి ఫలించే వారంగా మారదాం. యేసు దీనిని ఇలా వివరించాడు:

> *ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి -ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు. గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింప బడియుండలేదు. యోహాను 7:37-39.*

యేసు పరిచర్య మూలంగా మానవులందరి సామర్థ్యాన్ని క్రైస్తవులు చేరాలని దేవుడు ఆశిస్తున్నాడు. మతపరమైన నమ్మకాలు గల వ్యక్తులు మరియు న్యాయపరమైన సిద్ధాంతాలు గల వ్యక్తులు వారి సామర్థ్యతను దేవుని కుమారుల వలె చేరుకోలేరు. అయినా, ప్రజలందరి ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చెను. ప్రతిఫలంగా, వారు దేవుని బిడ్డలుగా ఉండటం తప్ప మరి ఏ ఇతర సామర్థ్యాలను కలిగియుండలేదు (యెషయా 43:6,7). అనేకమంది ప్రజలు మానవత్వాన్ని పొందడానికి విఫలమ వుతారని దీని అర్థం (ఎఫెసీ. 4:17-19). వారు "జంతు స్థాయి" ఉనికితో పని చేస్తారు (యూదా 10; 2 పేతురు 2:10-12). క్రైస్తవులు దేవుని పిల్లలుగా అభివృద్ధి చెందుతారు లేదా క్రైస్తవులు ఈ లోకంలో ఉండి కూడా దేవుని కొరకు ఫలించే సామర్థ్యతను ఆశిస్తున్న దేవుని విషయంలో విఫలమవుతారు (హెబ్రీ. 2:10). దేవుని వాక్యమనే విత్తనం కొరకు క్రైస్తవులు పొలమైయున్నారు (1 కొరింథీ. 3:6). ఆయన వాక్యం దేవుని రాజ్యం యొక్క వర్తమానమైయుంది మరియు ఆయన వాక్యం తన నిత్య రాజ్యంలో పిల్లలుగా నుండుటకు ప్రజలెలా సృష్టించబడ్డారో తెలియజేసే వర్తమానమై యున్నది (మత్తయి 13:19, 37, 38; లూకా 8:11). యేసు తన రక్తంతో కొన్న సంఘ సభ్యుల కోసం ఈ కార్యక్రమముంది (అపొ. కార్య. 20:28; 1 కొరింథీ. 3:10, 11).

దేవుడు ప్రేమయైయున్నాడు; కాబట్టి ఆయన తన శత్రువులను ప్రేమించుటకు శక్తిగలవాడు మరియు ప్రేమించుటకు ఇష్టపడుచున్నాడు (1 యోహాను 4:16). ఆయన తన శత్రువుల పట్ల తన ప్రేమను కనుపరిచాడు (యోహాను 3:16-18).

> *ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతి వాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగు నొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును. యోహాను 3:19-21.*

క్రైస్తవులు వెలుగులోనికి వచ్చిరి (1 యోహాను 1:5-7). వాస్తవానికి, మనం "మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును... జీవ వాక్యమును చేత పట్టుకొని, లోకమందు జ్యోతులవలె" జీవపు వెలుగైయున్నాము (ఫిలిప్పీ. 2:15, 16). "తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి" అని యేసు చెప్పుచుండగా, వారు వ్యర్థులని యేసు వర్ణించలేదు మరియు వారిని గూర్చి వ్రాయకుండా ఉండలేదు (మత్తయి 5:22). తన తండ్రి తనకు అందుబాటులో ఉంచిన "పన్నెండు సేనా వ్యూహములకంటె" ఎక్కువ ఉన్న దూతలను ఆయన పిలువలేదు (మత్తయి 26:53). మన వాక్య భాగంలో ఆయన బోధించినట్లుగా మరొక చెంపను త్రిప్పుట చేత ఆయన వారిని ప్రేమించాడు.

ప్రజలు ఎందుకు దుష్టులైయున్నారో అనేది మనం గ్రహించినప్పుడు మన శత్రువులను ప్రేమించటానికి సాధకము చేయడానికి ఇష్టపడతాము. యేసు చెప్పాడు. "వారి క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రారు." పరిపక్వత గల ప్రజలందరూ పాపులుగా మారారు. క్రైస్తవులు నీతిమంతులుగా తీర్చబడిన పాపులు (రోమా 5:18). అయిననూ, కొంతమంది ప్రజలు చెడ్డ పాపులైయున్నారు. ప్రజలకు వారి పాప స్వభావం కనబడకుండునట్లు వారు అనేక దుష్ క్రియలను చేస్తారు. కయీను యొక్క స్వంత క్రియలు చెడ్డవై యుండెను గనుక అతడు హేబెలును చంపాడు (1 యోహాను 3:12). పాపమనే బలహీనతను తాము మోయుచున్నామని ఎరిగిన ప్రజలు మరియు క్రైస్తవులు దానిని దేవునికి అప్పగించటానికి తిరస్కరించి నప్పుడు, వారు ప్రమాదంగా మారతారు. వారు ఆత్మీయంగా తమకు తాము ప్రమాద భరితంగా మారతారు. వారు కలిగియున్న పాపాన్ని దాయటానికి ప్రయత్నిస్తున్నారనే సంగతిని బయటపెట్టు ఎవరికైనా సరే వారు హాని తలపెడతారు. రెండవ పాఠంలో కోపము యొక్క అభ్యాసం నుండి మనం నేర్చుకొన్న ఒక సంగతి ఏంటంటే కోపాన్ని రేపేది "గాయపర్చబడిన శూన్యత".

దయచేసి గమనించండి; "లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు." యోహాను 3:17. ఒక వేళ యేసు గనుక లోకానికి తీర్పును ప్రకటించినట్లయితే, ఆయన "లోక రక్షకుడు" కాకపోయియుండేవాడు. లోకాన్ని ప్రేమించటాన్ని బట్టి ఆయన లోకాన్ని రక్షించాడు. క్రైస్తవులకు చెడు క్రియలు చేసిన వారిని మరియు వారి పాపముల నిమిత్తం పశ్చాత్తాప పడటంలో విఫలమైన వారిని ఆయన శిక్షించుటకు తండ్రియైన దేవుడు యేసును మరలా పంపించును (2 థెస్స. 1:6,7). క్షమాపణ ప్రేమను పురికొల్పుతుంది (లూకా 7:47). యేసు, లోకంలోనికి ప్రేమను తెచ్చాడు మరియు

జనసమూహములు ప్రేమించునట్లుగా వారిని ఆయన పురికొల్పాడు. క్రైస్తవుని పాపాల క్షమాపణకై ఇది దేవుని సూత్రమైయున్నది. మనకు వ్యతిరేకంగా చేసిన అతిక్రమాలను బట్టి వారిని మనం క్షమించనంతవరకు దేవునికి మరియు "ఆయన పోలికెలో సృష్టించబడిన" ప్రజలకు వ్యతిరేకంగా చేసిన మన పాపాల యొక్క క్షమాపణను పొందుట అనే దానిని మనం ఆశించలేము (యాకోబు 3:9).

> *మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.* *మత్తయి 6:14,15.*

మనకు వ్యతిరేకంగా పాపం చేసిన ప్రజలను క్షమించటం అనేది అంత సులభమైన విషయం కాదు. వారు మనకు వ్యతిరేకంగా చేసిన పాపం కావాలని చేసిందిగాను మరియు వారు పశ్చాత్తాపం పొందకపోవడంగాను జరిగినప్పుడు ఇది ప్రత్యేకంగా మరింత క్లిష్టమైనదిగా ఉంటుంది. కుడి చెంప మీద కొట్టు చెడ్డ ప్రజలను క్రైస్తవులు ఎదుర్కొంటారు. అది ఒక భౌతికమైన దాడి కాకపోవచ్చు; అయిననూ, అది మనల్ని బహుగా బాధిస్తుంది. ఇది మన క్రైస్తవ జీవితంలో ఒక వివరించదగ్గ కదలిక, మనమేమి చేస్తాం? మనకు ఒక అవకాశముంది వారి వంక సుస్పష్టముగా చూసి ఏమి చేయకుండా ఉండడమే. మనం ధైర్యవంతులమైతే మనం తిరిగి కొట్టగలము. వారిపై మరియు అట్టిరీతిగా ఉన్న వారిపై కుట్రతో పగతీర్చుకోవడానికి మనం పళ్లు కన్పించేటట్లు నవ్వి వెళ్లిపోవచ్చు.

ఈ పరిస్థితిలో మనం ఏమి చేస్తామనేది మనం పరిస్థితిని ఎదుర్కొనక ముందు మనం వృద్ధి చేసుకున్న వైఖరిపై ఆధారపడి ఉంటుంది. మనం తప్పక కలిగియుండి వృద్ధిచేసుకోవాల్సిన వైఖరిని యేసు మనకు బోధించాడు (మత్తయి 5:10-12). వారు యేసును కొట్టినప్పుడు ఆయన కలిగియున్న వైఖరిని మనం కలిగియుంటే, మనం మరొక చెంపను త్రిప్పుతాము. మనం "క్రీస్తువలె" ఉంటాము. మనం "దేవుని కుమారులనబడుదుము." మత్తయి 5:9. వరదలు రాకముందే మనం తప్పక మన పునాదిని కట్టుకొనియుండాలి; లేదంటే, మన గుణం కోపంతో వ్యక్తీకరించ బడుతుంది (మత్తయి 7:24-27).

క్రైస్తవులు "తక్కువ స్థాయి క్షమాపణ" ను సాధకం చేయలేరు మరియు అక్కడితో విషయం పూర్తియగునట్లు ఆశించలేరు. విషయం మర్చిపోబడవచ్చు; అయినా, ఇది దాని ఉనికిని కొన్ని అనుకోని లేదా మర్మమైన మార్గాలలో తెలియపరచు కుంటుంది. ఉదాహరణకు, అది జరుగుతుందని మనం ఎరుగక పోయినప్పటికిని మనకు వ్యతిరేకంగా చేయబడిన చెడు కొరకై ఈ వ్యక్తి వంశం యొక్క ప్రజలందరికి వ్యతిరేకంగా మనం పగను కలిగియుండచ్చు. సమూహముల మధ్య సంఘర్షణలకు ఆధారం ఇదే. "దాచబడిన ద్వేషము" చేత పగపట్టబడిన సాంకేతిక లోకంలో మనం జీవిస్తున్నాము. మానవుల యొక్క మంచి కొరకు మన వనరులను ఉపయోగించడానికి బదులు ఆయుధసామాగ్రి కొరకు పన్నులతో వారి పౌరులపై అధిక భారాన్ని మోపుతున్నారు. ఇలాంటి యుద్ధంలో సరిహద్దులు లేవు. ఒకానొక చోట నాగరికతలు లేచు సంగతి నొద్ద తిమోతికి పౌలు చెప్పిన చోటుకి మనం చేరి యుండవచ్చు (2 తిమోతి 3:1-5). నాగరికతలు విడిపోవటమనేది ఒక సిద్ధాంతమైయుంది, రాజకీయ శాస్త్రవేత్త మరియు రచయిత అయిన శామ్యూల్ పి హంటింగ్టన్ దీనిని సూచించాడు.

చెడుతో ఉన్న సంగతిని ముగించివేయుటకు, మనకు చెడుగా చేయబడిన క్రియలను క్రైస్తవులమైన మనం తప్పక గుర్తించాలి. మనం మొదట క్రియను చెడుగా గుర్తించనంతవరకు చెడు చేసిన వ్యక్తితో మన సంబంధాన్ని మనం రూఢీ పరచలేము. మనం చెడుకు పేరు పెట్టిన తర్వాత, ఆ కార్యం చేసిన వ్యక్తి పశ్చాత్తాపపడకపోయినా లేదా మనల్ని క్షమాపణ అడగకపోయినా మనం ఆ వ్యక్తిని తప్పక క్షమించాలి. "అదనపు మైలు వెళ్లడం" అని చెప్పటంలో యేసు ఉద్దేశమిదే కావచ్చు. ఏ సందర్భంలోనైనా, మనకు చేయబడిన తప్పులను మనం మోసుకోకూడదు. ఇది మన గుణాన్ని బలహీనపరుస్తుంది. మనం సంఘటనను తప్పక బయట ఉంచాలి. మనం గనుక విషయాన్ని పూర్తి చేయకపోతే, మనకి వ్యతిరేకంగా చేయబడిన చెడు మనల్ని స్వాధీన పరచుకుటుంది. మనకు వ్యతిరేకంగా పాపం చేసిన వ్యక్తిని మనం హృదయ పూర్వకంగా క్షమించాలి.

ఒక ప్రత్యేకమైన పాపం యొక్క క్షమాపణ లేకుండా మనకు వ్యతిరేకంగా పాపం చేసిన వ్యక్తితో మన సంబంధాన్ని దృఢపరచడమనేది "తక్కువస్థాయి క్షమాపణ." మనకు చెడుగా చేయబడిన దానిని మనం తప్పక గుర్తించాలి. వ్యక్తిని క్షమించుటకు లేదా క్షమించకుండా ఉండుటకు ఒక విశిష్టమైన నిర్ణయాన్ని మనం తీసుకోవాలి. యేసు క్షమించుటకు కోరుకున్నాడు. లోక పాపాలకు ఆయన పేరు పెట్టి మనల్ని క్షమించాలనే నిర్ణయాన్ని తీసుకున్నాడు. మరొక చెంపను త్రిప్పడం మరియు అదనపు మైలు నడిచి వెళ్లడానికి సంబంధించిన ఆయన నిర్ణయం తనను సిలువకు పంపించింది. తిరగటానికి లేదా తిరగకపోవడానికి మనం కూడా అదే అవకాశాన్ని కలిగియున్నాం. మన సిలువనెత్తుకొని క్షమించటాన్ని మనం కోరుకోగలము, తద్వారా దేవుని కుమారునిగా మనం గుర్తించబడతాము. మరొక ప్రక్క, మనం తిరిగి కొట్టడానికి నిర్ణయించుకోగలం. ఇది చెడు ఎన్నిక కావచ్చు ఎందుకంటే ఇది యేసు జీవ నియమంతో మన స్వభావం యొక్క గుణగణాలను కూర్చుటకు అనుమతించదు.

దేవుని కుమారులుగా అభివృద్ధిచెందడానికి క్రైస్తవుల కొరకైన దేవుని యొక్క అతికష్టమైన పిలుపును తొలగించటం చేత చాలామంది బోధకులు శిష్యులను గెలవడానికి ప్రయత్నిస్తున్నారు

"బుగ్గగిల్లు" చనువుతో తమ కొరకు శిష్యులను చేసుకొంటున్నారు, అయితే వారు క్రీస్తునకు శిష్యులు కాలేరు (2 తిమోతి 4:2-5; లూకా 6:35, 36; 9:23, 62). "క్రీస్తునందు" బిడ్డలను అభివృద్ధిపరచుటకు దేవుని కార్యక్రమము అనేది శ్రమల చేత క్రమశిక్షణయైయున్నది (హెబ్రీ. 12:4-13). భూమి మీద నున్న చాలామంది ప్రజలు అనుదిన జీవితంలో ఈ దృక్పథాన్ని స్వీకరించటానికి సిద్ధంగా ఉంటారు; అయినా, దేవుని విషయంలోకి వచ్చినప్పుడు, ఏదో ఒక రీతిగా, "కృపామేఘం" పై పరలోకానికి వారు వెళ్తారని తలుస్తారు. దేవుడు యేసుక్రీస్తు ద్వారా మనకు కృపననుగ్రహించాడు, అందుచేత క్రైస్తవులమైన మనం ఆయనతో సమాధానాన్ని కలిగియుండగలం (రోమా 5:1). దేవునితో మనం సమాధానాన్ని కలిగియున్నాం గనుక, తన మహిమలో పాలిభాగస్థులమవుటకు మనం నిరీక్షించగలం (రోమా 5:2). ఈ విషయం నొద్దనే, "మన శ్రమలలో మనం ఆనందిస్తాము." కనుక "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడై యుండిన ప్రకారము మీరును పరిపూర్ణులై యుండుడి" అనే వాక్యం వైపుగా మన ఆత్మీయ ఎదుగుదలను ప్రారంభించగలము (మత్తయి 5:48).

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుడు మనలో సృష్టించిన అవసరతల కొరకు సంతృప్తిని పొందునట్లు క్రైస్తవులకు సహాయం చేసేలా దేవుడు కార్యక్రమాలను ఏర్పరుస్తాడు. ఈ కార్యక్రమాలలో కొన్నిటిని పేర్కొనండి.
2. యేసు చేత బోధింపబడిన ఉద్రేక వైఖరులు మరియు మన స్వాభావిక అవసరతలు మధ్యగల సంబంధం ఏమిటి?
3. పైన అడిగిన ప్రశ్నలకు మీరిచ్చే జవాబులలో ఒక వ్యక్తి గుణం యొక్క బలము ఎలా పనిచేస్తుంది?
4. యెరూషలేములో యూదుల కోసం దేవుడు నియమించిన దానికంటే శ్రేష్టమైన ఆరాధన కార్యక్రమాన్ని నియమించటం అనేది భూమి మీద యేసు పరిచర్య కాదని గ్రహించటం క్రైస్తవులకు ప్రాముఖ్యమైనది ఎందుకు?
5. బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పిన "మారుమనస్సుకు తగిన ఫలము ఫలించుట" మరియు యేసు చెప్పిన "ఉప్పు మరియు వెలుగు" మధ్య ఉన్న సంబంధం ఏమిటి?
6. మన గత పాఠాలనుండి మన వాక్య భాగం ఏ భావంలో "మరొక దిశలో అడుగైయున్నది?
7. ఎవరైనా ఒకరు మనల్ని తిరిగి కొట్టినప్పుడు ఒక క్రైస్తవుని కొరకు ఫలించే సాధకము యొక్క విలువ ఏమిటి?
8. ఒక వ్యక్తి తిరిగి కొట్టబడినప్పుడు తిరిగి ప్రతిస్పందించని పురుషుడ్ని సినిమాలు మరియు కొన్ని ఆకర్షించే పుస్తకాలు ఎలా ప్రభావితం చేస్తాయి?
9. ప్రపంచమంతటా సమాజాల యొక్క ఆలోచనా విధానాన్ని ఇది ఎలా ప్రభావితం చేస్తుంది?
10. యేసు ఈ ప్రఖ్యాతిగాంచిన లోక దృష్టిని ఎందుకు చూపలేదు?
11. "స్వార్థపూరిత" ప్రజల యొక్క ప్రపంచ దృక్పథం "తిరిగికొట్టుట" అనే వారి దృక్పథంతో ఎలా విబేధిస్తుంది?
12. మత్తయి 5:43-48లో ఉన్న యేసు బోధను ఒక వ్యక్తి సంపూర్తిగా అంగీకరించ నంతవరకు, మత్తయి 5:38-42లో ఉన్న యేసు బోధలను ఆ వ్యక్తి చర్చించి స్వీకరించుటకు ఎందుకని సిద్ధంగా ఉండకపోవచ్చు?
13. దేవుని ప్రజలు తప్పక ప్రేమించాల్సిన వారిని గూర్చిన "ప్రామాణికమును" యేసు ఏ భావంలో తెలియజేసాడు?
14. యేసు బోధించిన ఉద్రేక స్వభావాలను ఒక క్రైస్తవుడు అభివృద్ధి చేసుకుంటు న్నట్లుగా ఆ వ్యక్తి ఎలా తెలుసుకుంటాడు?
15. గుణం మరియు వ్యక్తిత్వం కలిసి ఎలా పనిచేస్తాయి?
16. యూదా ప్రజలతో దేవుడు కలిగియున్న సహవాసానికి పైగా క్రైస్తవులు మరియు దేవుడు మధ్య ఉన్న సహవాసాన్ని యేసు మరణం యొక్క మహిమ పరచబడుట అనేది ఏ విధానంలో హెచ్చించింది?
17. భూమి మీద పరిపక్వత గల ప్రజలందరి సామర్థ్యత స్థాయి ఏమిటి?
18. జీవితంపై యేసు చూపిన వెలుగును తప్పించుకోవడానికి ప్రజలు ఎందుకు ప్రయత్నిస్తున్నారు?
19. క్షమాపణ ప్రేమను ఎలా పురికొల్పుతుంది?
20. వ్యతిరేకంగా పాపం చేసి పశ్చాత్తాపపడక మరియు క్షమాపణ అడగని వ్యక్తి పట్ల ఒక క్రైస్తవుడు చూపించే క్షమాపణలో ఉన్న చిక్కులను వివరించండి.